ఇన్‌స్పైర్ అవార్డుకు మాడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

అవార్డుకు ఎంపికైన రుచిత

షాబాద్, ఫిబ్రవరి 17: షాబాద్ మాడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న కె.రుచిత అనే విద్యార్థిని ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైంది. సైన్స్ ప్రాజెక్టులో భాగంగా సృజనాత్మకంగా ఆలోచించి ప్రస్తుతం పెరిగిపోతున్న ప్లాస్టిక్‌ని ఉపయోగించి ఇంటి నిర్మాణంలో ప్లాస్టిక్‌ని ఏ విధంగా వాడాలి అని ఉపాధ్యాయులు రాఘవేందర్, వెంకటేశ్వర్లు సహాయంతో ప్రదర్శించినందుకు అవార్డు పొందినట్లు చెప్పారు. పీఎం శ్రీ స్కీమ్ కింద ఎంపిక కావడంతో విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపుటకుగాను ఉచిత కరాటే తరగతులు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ పరీక్షలో షాబాద్ మాడల్ పాఠశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాచ్య తెలిపారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె. రాధిక, ఎంపీసీ విద్యార్థి జేఈఈ మెయిన్స్ మొదటి సెషన్ పరీక్షలో ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ వెంకటేశ్వర్లు, రబియా, జ్యోతి, మహేందర్, మారుతి, విద్యార్థులు తదితరులున్నారు.

పార్టీ మారే వారికి గుణపాఠం తప్పదు

ఆమనగల్లు, ఫిబ్రవరి 17 : పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్న నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు అన్నారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీలు మారుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించటం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

షాద్‌నగర్‌టౌన్ : విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేస్తున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

నందిగామ : దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఆమనగల్లులో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, జడ్పీటీసీ అనురాధ, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, బీఆర్ఎస్ కార్యకర్తలు

- కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకొన్న బీఆర్ఎస్ శ్రేణులు
- రోగులకు పండ్లు పంపిణీ చేసిన కార్యకర్తలు

కడ్తాల్ : కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లోని గ్రామాలు, తండాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. రావిచేడ్ గ్రామంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బొప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రమేశ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ వసంత, నాయకులు బాలకృష్ణ, జితేందర్‌రెడ్డి, పవన్‌కుమార్, రవి, మల్లేశ్‌యాదవ్, యాదయ్య, కృష్ణయ్య, మహేశ్, శ్రీశైలంయాదవ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : మండల కేంద్రంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కేసీఆర్ నాయకత్వం దేశానికి, రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ దార సురేశ్, నాయకులు తుప్పుడు నర్సింహ, కృష్ణ, భీంరెడ్డి, నర్సింహ, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : కేసీఆర్ జన్మదినం సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఎదిరె రాములు మాజీ సీఎం కేసీఆర్‌ను ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కడ్తాల్ : రావిచేడ్ గ్రామంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బొప్పిడి గోపాల్

ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

షాద్‌నగర్‌టౌన్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎంఎస్ నటరాజ్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను దేశానికే దిక్సూచిగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. నిరంతం పేద ప్రజల అభ్యన్నతికి కట్టుబడి పని చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెట్ల పావని, ప్రేమలత, ప్రతాప్‌రెడ్డి, శారద, కౌసల్య, మాధురి, నాయకులు యుగేందర్, జూపల్లి శంకర్, నర్సింహులు, శేఖర్, నందకిశోర్, సలీం, రవి, శ్రీను, రాఘవేందర్, శివాజీనాయక్, అశోక్, మల్లేశ్, అశోక్, వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా శనివారం ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నియోజక వర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, నాయకులు కాల్లె గణేశ్, దేవేందర్‌గౌడ్, బీరప్ప, మైసయ్య, శేఖర్, శ్రీశైలం, దేవదాసు, అంజయ్య, సాయి తదితరులున్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అంధుల ఆశ్రమంలో కేక్ కట్‌చేసి పండ్లను పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, వినోద్, శివ, వీరేశ్, కాజు, కరుణాకర్, జలందర్, దయాచారి, గిరి, సంపత్, సాయి తదితరులున్నారు.

ఆమనగల్లు : ఆమనగల్లు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ అనురాధతో కలిసి కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో నాలపురం శ్రీనివాస్ రెడ్డి, పత్యానాయక్, నిరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, పరమేశ్, రమేశ్, బాలస్వామి, కొమ్ము ప్రసాద్, సతీశ్, విక్రమ్, యాదయ్య, వెంకటయ్య, సుమన్, దేవేందర్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : మున్సిపాలిటీ పరిధిలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమం ప్రవీణ్‌కుమార్, శశిధర్‌రెడ్డి, వాసుదేవ్ కన్నా, పాపారావు, గోపాల్‌రెడ్డి, అశోక్, ఫరీద్, శ్రీనాథ్, ఇంద్రసేనారెడ్డి, మధు, రఘు నందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : కేక్ కట్ చేస్తున్న నాయకులు

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు చేవెళ్ల విద్యార్థిని

సాత్విక తయారు చేసిన నమూనా హెల్మెట్

మొయినాబాద్, ఫిబ్రవరి 17: ఇన్‌స్పైర్ మనక్ అవార్డు పేరుతో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని సాత్విక ఎంపికైంది. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ అవార్డు పేరుతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ, గురుకులాలు, మాడల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 84 రకాల ప్రదర్శనలు ఆయా పాఠశాలల విద్యార్థులు ఆన్‌లైన్‌లో జిల్లా విద్యా శాఖ అధికారులకు పంపారు. విద్యార్థులు పంపిన ప్రదర్శనలను జ్యూరీ మెంబర్స్ ప్రొఫెసర్ సురేశ్, ప్రొఫెసర్ ఎన్ రఘునందన్, సీనియర్ ప్రాజెక్టు అసోసియేట్ సుబ్రత్‌కుమార్ పరిశీలించి 8 ప్రదర్శనలను ఎంపిక చేశారు. వీటిలో చేవెళ్ల విద్యార్థిని సాత్విక మాన్‌సూన్ హెల్మెట్‌ను తయారు చేసింది. ఈ హెల్మెట్ కాలానికి అనుగుణంగా ధరించవచ్చని రాష్ట్రస్థాయిలో నిర్వహించే ప్రదర్శనకు ఎంపిక చేశారు. సాత్విక రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం, సాత్విక తయారు చేసిన నమూనాకు మద్దతుగా నిలిచిన టీచర్ అనితను ఆర్‌సీవో డాక్టర్ శారద, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

మేడిగడ్డ తండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ నేనావత్ అనిత

ఆమనగల్లు, ఫిబ్రవరి 17 : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎంపీపీ నేనావత్ అనిత అన్నారు. మండల పరిధిలోని మేడిగడ్డ తండాలో శనివారం ఎంపీపీ నిధులు రూ.2.10లక్షలు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లేశ్, విజయ్, కేవీఎన్ఆర్ యువసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్, నాయకులు పురుషోత్తం, హేమ, సోమ్లా, వినయ్, శ్రీను, హన్మ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మజీద్‌పూర్ గ్రామస్తులు

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 17 : ప్రభుత్వ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంకను మజీద్‌పూర్ గ్రామస్తులు శనివారం కలిశారు. గ్రామంలో 'ఇంటికి వందా.. బడికి చందా' పేరుతో రూ.15 లక్షలు వచ్చాయని కలెక్టర్‌కు వివరించడంతో అభినందించారని హెచ్ఎం విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. త్వరలో పాఠశాలను సందర్శిస్తానని కలెక్టర్ తెలిపారని ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధికి రాష్ట్ర, జిల్లా స్థాయిలో పచ్చిన అవార్డులను తాజా, మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి వివరించడంతో ఆయన కృషిని అభినందించారని తెలిపారు. పాఠశాలలకు సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో వందేమాతరం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు రవీంద్ర, మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు గణేశ్‌గౌడ్, చైతన్య రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సతీశ్‌నాయర్ గురుస్వామికి ఘన నివాళి

కొత్తూరు, ఫిబ్రవరి 17: సతీశ్‌నాయర్ గురుస్వామి మృతి చెందడంతో శనివారం కొత్తూరు చౌరస్తాలో ఆయన చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. కేరళకు చెందిన సతీశ్‌నాయర్ గురుస్వామి అయ్యప్ప స్వామి పరమ భక్తుడని తెలిపారు. షాద్‌నగర్ పరిసర ప్రాంతాల్లో అయ్యప్పస్వామి పడిపూజ ఎక్కడ జరిగినా గురుస్వామి తప్పక ఉండేవారని గుర్తుచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింహాగౌడ్, నర్సింహ, వీ.శ్రీనివాస్, చిన్నారెడ్డి, ఆంజనేయులు, ఏ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

నందిగామ: సతీశ్‌నాయర్ గురుస్వామి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస వదిలారు. దీంతో మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గురుస్వామి అభిమానులు సతీశ్‌నాయర్ చిత్రపటానికి పూలమలలు వేసి నివాళులర్పించారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్

- సీజీఆర్ వ్యవస్థాపకురాలు లీలమ్మ

కడ్తాల్, ఫిబ్రవరి 17: కష్టపడి చదివితే జీవితంలో ఉన్నతంగా ఎదగవచ్చని సీజీఆర్ వ్యవస్థాపకురాలు లీలమ్మ అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి సమీపంలోని ది ఎర్త్ సెంటర్‌లో దివంగత నేత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా... కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ ఆధ్వర్యంలో శిఖర ఐఏఎస్ అకాడమీ సంస్థ సహకారంతో... యువతీయువకులకు ఎస్సై, కానిస్టేబుల్, గ్రూప్ పరీక్షలకు ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా తరగతులకు హాజరైన వారిలో పది మంది యువకులకు కానిస్టేబుల్, ఒకరు గురుకుల విద్యాలయంలో ఫిజికల్ డైరెక్టర్‌గా ఉద్యోగాలు సాధించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారిని శనివారం ఎర్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు పద్మారెడ్డి, మనోహర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, సీజీఆర్ వ్యవస్థాపకుడు లక్ష్మారెడ్డి, శిఖర అకాడమీ డైరెక్టర్ దీపికారెడ్డి, ఎస్‌ఆర్ సంస్థ ఇన్‌చార్జి రజనీకాంత్, సీజీఆర్ సంస్థ ప్రతినిధి డాక్టర్ ఉమా మహేశ్వర్‌రెడ్డి, ప్రోగాం ఆఫీసర్ వెంకటేశ్, కోటయ్య, బీరేశ్, నగేశ్, సుష్మ పాల్గొన్నారు.

ఒక్కరోజు ఉపాధ్యాయులుగా..

కడ్తాల్:ముద్విన్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కడ్తాల్, ఫిబ్రవరి 17 : మండల పరిధిలోని ముద్విన్, ఏక్వాయిపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ముద్విన్ పాఠశాలలో హెచ్ఎంగా భార్గవ్, విద్యా శాఖ మంత్రిగా శివకుమార్, కలెక్టర్‌గా శైలజ, ఆర్జేడీగా శ్రీజ, డీఈవోగా కావేరి, డిప్యూటీ డీఈవోగా ప్రణతి, ఏక్వాయిపల్లి పాఠశాలలో ఆర్జేడీగా శ్రావణి, డీఈవోగా అక్షయ, ఎంఈవోగా శివ, హెచ్ఎంగా చరణ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు నిర్మల, శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జంగారెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో..

ఆమనగల్లు, : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారిగా శివ ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలుగా మల్లిశ్వరి, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గాజుల రామలక్ష్మయ్య, ఉపాధ్యాయుడు పి.వెంకటాచారి పాల్గొన్నారు.

కొనసాగుతున్న శ్రీవారి ఆలయ బ్రహ్మోత్సవాలు

ఆమనగల్లు, ఫిబ్రవరి 17: మండలంలోని శెట్టిపల్లిలో వెలిసిన అలివేలు మంగా సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మెళ్లారి నవీన్ శర్మ సమక్షంలో ఆలయంలో శనివారం ఉదయం నుంచి చక్రతీర్థం, ఆశీర్వచనం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మాజీ సర్పంచ్ అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎగిరిశెట్టి సత్యం, ఆలయ చైర్మన్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలి

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 17 : తమ హయాంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు రావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కౌకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ గాయత్రిగోపాలకృష్ణ అన్నారు. శనివారం కౌకుంట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఆవరణలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కౌకుంట్ల గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో దాదాపు రూ.65 లక్షల అభివృద్ధి పనులు చేశామని, అందులో ప్రభుత్వం నుంచి కేవలం రూ.7.5 లక్షలు మాత్రమే విడుదల అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

నందిగామ, ఫిబ్రవరి 17: రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన నందిగామ మండల కేంద్రంలోని రైలు పట్టాలపై శనివారం జరిగింది. రైల్వే కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. సుమారు 50-55 ఏండ్ల వయస్సు ఉన్న వ్యక్తి నందిగామ శివారులోని రైలు పట్టాలపై రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి దగ్గర బెంగళూరు నుంచి తిరుపతి వెళ్లే బస్సు టికెట్ లభించింది. మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి..

శంకర్‌పల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ఫత్తేపూర్‌కు చెందిన రవీందర్ (30) శుక్రవారం పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. శనివారం మధ్యాహ్నం ఫత్తేపూర్ వంతెన కింద ఉన్న గ్యాస్ పైప్‌లైన్ గుంతలో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గతంలో లే అవుట్ చేసిన భూములకు నో రిజిస్ట్రేషన్

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 17 : మండల రెవెన్యూ పరిధిలోని గ్రామాల్లో గతంలో లే అవుట్ చేసిన భూములకు ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయలేమని తహసీల్దార్ రవీందర్‌దత్తు తెలిపారు. ధరణి సాకుతో ఎప్పుడో లే అవుట్లు చేసిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, రిజిస్ట్రేషన్ చేయాలని వచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ అధికారులను తప్పుతోవ పట్టించి ఇబ్బందులకు గురిచేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేత

వంట పాత్రలు, ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మంచాల, ఫిబ్రవరి 17: మండల పరిధిలోని కాగజ్‌ఘట్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు తిరుమణి సాయి శ్రేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు, పండ్లు, మధ్యాహ్న భోజనానికి సరిపడా వంట సామగ్రి పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ తిరుమణి శేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో వారికి అవసరమైన సామగ్రిని అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అండాళు, ఉపాధ్యాయులు విజయావనకార్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు తిరుమణి మనస్వి, కృష్ణ, యాదయ్య, పాలగోని శ్రీను, హర్షవర్ధన్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

కడ్తాల్, ఫిబ్రవరి 17: జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థినులకు రూ.5 వేల చొప్పున నగదు బహుమతిని అందజేస్తానని ఆయన పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మంచాల, ఫిబ్రవరి 17 : ఆరుట్ల గ్రామంలో ఈ నెల 23 నుంచి 26 వరకు నిర్వహించనున్న వేణుగోపాల స్వామి జాతర ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను శనివారం ఎంపీటీసీలు చీరాల రమేశ్, కావలి శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాల శంకర్, కార్యదర్శి వెంకటేశ్, గ్రామస్తులు జనార్దన్‌రెడ్డి, కందాల శ్రీశైలం, ఎండీ జానీపాషా, యాదయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

కడ్తాల్, ఫిబ్రవరి 18 : మక్తమాదారం గ్రామంలో కొలువైన వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయంలో గంధపవలి ఉత్సవం, నిత్యనిధి, హోమం, బలిహరణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తి తేరులో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయ పరిసరాల్లో తేరును లాగారు. గోవిందా నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. అంతకుముందు ఆలయంలో భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరుమల వింజమూరు రామానుజాచార్యులు, నాయకులు నర్సింహ, సాయిలు, చంద్రమౌళి, గణేశ్, భిక్షపతి, రాజు, చందు, మల్లేశ్, హరీశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనతో ముందుకు సాగాలి

షాబాద్, ఫిబ్రవరి 17: విద్యార్థులు లక్ష్య సాధనతో ముందుకు సాగాలని వెల్‌స్పన్ ఫౌండేషన్ జీఎం సురేఖ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ మాడల్ పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాచ్య, ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా : వ్యక్తి మృతి

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 17: ఆటో బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లిపీఎస్ పరిధిలో జరిగింది. ఎస్సై సంతోష్‌రెడ్డి తెలిపిన వివరాలు.. పులి సారయ్య (60) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం కంది గ్రామంలో పని నిమిత్తం వెళ్లాడు. తిరిగి ట్రాలీ ఆటోలో శంకర్‌పల్లికి వస్తుండగా డ్రైవర్ హబీబ్ అస్లాం అజాగ్రత్తగా నడుపడంతో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో అక్కడికక్కడే సారయ్య మృతి చెందాడు. అదే ఆటోలో వస్తున్న సారయ్య భార్య వనమ్మ (50), కూతురు స్వరూప (36)కు తీవ్ర గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లింగార్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి

బోడకొండలో ఓ రైతు పొలంలో లింగార్షక బుట్టలను పెడుతున్న డాక్టర్ పద్మావతి

మంచాల, ఫిబ్రవరి 17 : వరిలో మొగి పురుగు నివారణ తగ్గించాలంటే తప్పనిసరిగా రైతులు లింగార్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలని